

# మనం

చిత్తూరు | తిరుపతి

శుక్రవారం 20, జూన్ 2025

4 పేజీలు




## ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ..

**యోగా జిల్లా ప్రజల నిత్యజీవితంలో ఒక భాగం కావాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**ఆంధ్ర ఊటీ హార్సిలీ హిల్స్ లో ఘనంగా యోగా కార్యక్రమం**





హార్సిలీ హిల్స్, జూన్ 19,మనం న్యూస్: ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ అని, అన్నమయ్య జిల్లాలోని ప్రతి వ్యక్తికి యోగా నిత్యజీవితంలో ఒక భాగం కావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.

యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమంలో భాగంగా... గురువారం ఉదయం ప్రముఖ పర్యాటక కేంద్రం ఆంధ్ర ఊటీ అని పిలవబడే హార్సిలీ హిల్స్ లోని గవర్నర్ బంగ్లా సమీపంలోని పార్కులో పర్యాటకశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, జిల్లా అధికారులు తదితరులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా మరియు రాష్ట్రంలోనే ఎత్తైన ప్రాంతమైన హార్సిలీ హిల్స్ లో దాదాపు 1000 మందితో మనం ఈరోజు యోగ నిర్వహించడం జరిగిందని, మన జిల్లాలో ఉన్నటువంటి అత్యంత సందర్శనీయ ప్రాంతమైన హార్స్లీ హిల్స్లో యోగా కార్యక్రమం నిర్వహించడం ఆనందించదగ్గ విషయమని అన్నారు. మన అన్నమయ్య జిల్లాలో మొట్టమొదటి కార్యక్రమం మదనపల్లిలో మొదలుపెట్టి చిట్టచివరి ఈవెంట్ టూరిస్ట్ ప్రాంతం ఆయన హార్సిలీ హిల్స్ నందు జరుపుకుంటున్నామని, 21వ తారీకు రాయచోటిలో 5000 మందితో నిర్వహిస్తూనే మన జిల్లా వ్యాప్తంగా అన్ని హ్యాబిటేషన్స్, అన్ని గ్రామాల్లో ఈనెల 21వ తారీకు ప్రత్యక్షంగా యోగ నిర్వహించబోతున్నామని ఆరోజు వైజాగ్ లో గౌరవ ప్రధానమంత్రి గారు, గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా అక్కడ ఐదు లక్షల మంది రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మందితో మనం యోగ నిర్వహించి, మన దేశం ప్రపంచానికి అందించినటువంటి అత్యంత ప్రాచీన మైన

5లో

## ఘనంగా రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలు

**కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు**





తిరుపతి,జూన్ 19,మనం న్యూస్:ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, భారతదేశ పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా గౌడపేరు చిట్టబాబు మాట్లాడుతూ భారతదేశ సమగ్ర అభివృద్ధికి రాహుల్ గాంధీ నాయకత్వం ఎంతైనా అవసరమని అన్నారు. జీవితంలో ఊహించని ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మేరు శిఖరంలా నిలబడ్డారని కొనియాడారు. దేశ సమగ్రత, సమైక్యతతో పాటుగా సంక్షేమం అభివృద్ధి ఫలాలు పేద, బడుగు, బలహీన వర్గాలకు అందాలంటే అది రాహుల్ గాంధీ తోనే సాధ్యమవుతుందన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్లు దేశ అభ్యున్నతికి ప్రగతికి దోహదపడే శక్తి సామర్థ్యాలు కడిగి ఉండాలని ఆకాంక్షించారు.పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూరాహుల్ గాంధీ నాయకత్వానికి దేశ ప్రజలు ముఖ్యంగా మేధావులు, విద్యార్థులు, యువత అండగా నిలవాలని పిలుపునిచ్చారు. లౌకిక భారత దేశంలో మతోన్మాద శక్తులకు స్థానం లేదని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా రాహుల్ గాంధీ చేస్తున్న ప్రయత్నానికి యావత్ ప్రజలు అండగా నిలవాలని తెలియజేశారు. 2024 భారత సార్వత్రిక ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరియు భారత్ జోడో న్యాయ్ యాత్రలను నిర్వహించి దేశ ప్రజలను ఒక్క తాటిపైకి తెచ్చారని తెలిపారు.పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గం నుండి గెలిచి ప్రతిపక్ష నాయకుడిగా నామినేట్ అయ్యారని దేశం కోసం ప్రత్యేకంగా గ్రామీణాభివృద్ధి, విద్య, ఉపాధి మరియు మహిళా సాధికారత వంటి అంశాలపై దృష్టి సారించి ఆదిశగా ప్రజలను చైతన్య వంతం చేస్తున్నారని చెప్పారు. రాజకీయాల్లో యువత భాగస్వామ్యం ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ దేశ భవిష్యత్తును రూపొందించడంలో యువతను భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. డీసీసీ ఉపాధ్యక్షుడు కళందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించిన రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారంలో 20 శాతం పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 6,000 చొప్పున హామీ ఇస్తున్న కనీస ఆదాయ హామీ పథకాన్ని ప్రకటించారని తెలిజేశారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించాలన్న కృతనిశ్చయంతో ఉన్నారని ఆయనకు ప్రజలు బాసటగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ కార్యదర్శి సుప్రజ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు పార్థసారధి రెడ్డి, గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపీచంద్, శివకుమార్, రెడ్డిపల్లి రమేష్, కార్యదర్శి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి తవన్ కళ్యాణ్, మైనారిటీ విభాగం అధ్యక్షుడు సలీముల్లా, కార్యవర్గ సభ్యుడు ఎం వాసు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, తిరుపతి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### తోతాపురి మామిడి రైతులకు

## తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై చర్యలు తీసుకుంటాం

**రైతులకు తక్కువ ధర చెల్లిస్తున్న రెండు రాంపుదారులపై కేసు పెట్టించిన జిల్లా కలెక్టర్**

**అన్ని రాంపుల వద్ద విఆర్ఓ లను,పోలీస్ కానిస్టేబుల్ లను ఉంచండి**

**మామిడిరైతులకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 0877 2236007 నకు ఫోన్ చేయండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**





పాకాల, జూన్ 19,మనం న్యూస్:తోతాపురి మామిడి రైతులకు తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ రాంపు దారులను హెచ్చరించారు. గురువారం సాయంత్రం దామల్ చెరువు వద్ద గల రాంపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. రాంపుదారులు తమ వద్ద నుంచి కేజీ మూడు రూపాయలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు వెంటనే రైతుల వద్ద ఫిర్యాదు తీసుకొని రాంపుదారులపై పోలీస్ కేసు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ అక్కడే ఉన్న సి ఐ ని ఆదేశించారు.అంతేకాక తానే దగ్గరుండి ఫిర్యాదును రాయించి జిల్లా కలెక్టర్ రైతులతో సంతకం చేయించారు. వెంటనే సోలాపూర్ రాంపు దారునిపై చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని ఆదేశించారు. ఇకపై ఏ ర్యాంపుదారుడు కూడా కనీసం నాలుగు రూపాయలు కి తగ్గకుండా తోతాపురి మామిడి కాయలను కొనుగోలు చేయాలని అలా చేయకుంటే వారి రాంపులను సీజ్ చేసి కేసులు బుక్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను పోలీస్ కానిస్టేబుల్ ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు.

అనంతరం దామల చెరువులోని జి ఎస్ కే సి ఎం ఎన్ రాంపును

5లో



## 21 న యోగాంధ్రను విజయవంతం చేద్దాం

**కమిషనర్ ఎన్.మౌర్య**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21 తిరుపతి తారకరామ స్టేడియంలో నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. గురువారం తారకరామ స్టేడియంలో జరుగుతున్న పనులను అధికారులతో కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. గ్రౌండ్ కు వచ్చే వారందరికీ అన్ని ఏర్పాట్లు పక్కగా చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. 21న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో రెండు రోజులు పాటు వాకర్స్ ను

5లో



## సేవా కార్య క్రమాలతో కోలా ఆనంద్ జన్మదిన వేడుక

శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ జూన్ 20 న పుట్టినరోజు సందర్భంగా ముందస్తు సేవా కార్యక్రమాలలో కోలా ఆనంద్ పాల్గొన్నారు. బసవయ్య పాళ్లెం చొక్కాని రామ్మూర్తి , బిందు రాయల్ ఆహ్వానం తో అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పుస్తకాలు పంచడం చేశారు. శ్రీకాళహస్తి రూరల్ మండలం వెలంపాడు గ్రామం అబ్బూరు పుల్లమ నాయుడు ఆహ్వానం తో పాఠశాల విద్యార్థి విద్యార్థినలకు పుస్తకాలు, స్వీట్స్ పంచారు. ఏర్పేడు సర్కిల్ లో మండల అధ్యక్షులు నరేష్ కృష్ణయ్య యాదవ్ సహకారంతో అన్నదాన కార్యక్రమం, రేణిగుంట మండల అధ్యక్షులు పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి పిలుపుమేరకు గుత్తి వారి పల్లి నందు క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించి, అన్నదానం చేశారు.శ్రీకాళహస్తి పట్టణం ముత్తరాసి పాలెం లో వీరాస్వామి ఆచారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సీనియర్ నాయకులు గరికపాటి రమేష్ బాబు వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో తుఫాన్ సెంటర్లో చీరలు, గాజులు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి డి బాలాజీ, జిల్లా అధ్యక్షులు కొండేటి గోపాల్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ వి రమణ, మండల అధ్యక్షులు ఏడం కృష్ణయ్య, భగీర్తి వెంకటేష్,సీనియర్ నాయకులు కూనాటి నాగరాజు, ధర్మయ్య యాదవ్, పెద్దపాలెం రవి ఆచారి,రాఘవ నాయుడు, చొక్కాని రవిచంద్ర, కన్నా వెంకటేశ్వర్లుతిరుపాల్ నాయుడు, రవి రాయల్, విజయ్, తులసి రామ్‌వినోద్, సురేష్, వినోద్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొజ్జల

శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో దాదాపు రూ. 24,62,489 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబాలను సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ పెద్ద కొడుకుగా ఉన్నారన్నారు.అనారోగ్య కారణాల వల్ల ఆర్థికంగా దెబ్బతిన్న ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ శ్రీకాళహస్తి రూరల్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తొట్టంబేడు మండల అధ్యక్షులు ముని రాజా, నాయుడు రేణిగుంట రూరల్ పట్టణ అధ్యక్షులు చంద్ర రెడ్డి, భాష ఏర్పేడు మండల అధ్యక్షులు నాగరాజు నాయుడు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన

శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్: శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ లో పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 49 వ వారం డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పనిచేసే జనసేన నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి,( పేట బ్రదర్స్) తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మహేష్,ప్రదీప్ కుమార్, మనీ, గరికపాటి చంద్ర కాపునాడు నియోజకవర్గ ఇన్చార్జి, మరియు జనసేన నాయకులు పగడాల ప్రతాప్ కాపు టౌన్ ప్రెసిడెంట్, అరిగల వేణుగోపాల్ కాపునాడు జిల్లా అధ్యక్షుడు, నాగవరం మాధవ, మురళి జొన్నలగడ్డ, బిజెపి అంపాళం రమణారెడ్డి, రాజా, నవీన్, ముని చంద్ర,మహిళలు , కవిత ,బత్తెమ్మ, శారద, గాయత్రి, పాల్గొన్నారు.




### ప్రభుత్వ ఆదేశాల మేర

# మద్దతు ధర చెల్లించాలి.. లేకుంటే కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్

(గంగాధర నెల్లూరు, జూన్ 19మనం న్యూస్): తోతాపురి మామిడిపై మద్దతు ధరకన్నా తక్కువ చెల్లించేవారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. గురువారం గంగాధర నెల్లూరు లోని జైన్ ఫ్యాక్టరీ ని, గుడిపాల ఆర్ ఎమ్ ఎం ఫ్యాక్టరీనిజిల్లా కలెక్టర్ స్వయంగా సందర్శించి మామిడి కాయల కొనుగోలు పై పరిశ్రమ యాజమాన్యం, రైతులు తో సమీక్షించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మేర తోతాపురి మామిడికాయలకు మద్దతు ధర చెల్లించాలని, ట్రేడర్లు, రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని తెలిపారు. మద్దతు ధరకంటే తక్కువ చెల్లిస్తే చర్యలు తీసుకుంటామన్నాడు. గుజు పరిశ్రమలకు మామిడికాయలను తెచ్చే రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలి. త్రాగునీరు, భోజనం, కల్పించాలని ఎమ్మార్వోలను, ఎంపీడీవోలను ఆదేశించారు జిల్లాలో మామిడి పంట ఉత్పత్తికన్నా ఎక్కువగా ఉన్న కారణంగా ప్యాకింగ్ మెటీరియల్ ను సమకూర్చుకుని ప్రాసెసింగ్ యూనిట్ల కెపాసిటీని పెంచుకోవాలని సూచించారు. మామిడి కాయలు కొనుగోలు చేసిన యాజమాన్యం సకాలం లో రైతులకు రావాల్సిన డబ్బులను అందించాలన్నారు. ధరల విషయంలో ప్రభుత్వ ఉత్తర్వులు అమలయ్యేలా చూడాలన్నారు. సీరియల్ నెంబర్ ప్రకారమే లోడ్ ఉన్న రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు టోకెన్ పద్ధతి కచ్చితంగా అమలు చేయుచున్నామని తెలిపారు.రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా చివరి కేజీ వరకు కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మండలాల్లో తహసీల్దార్లు, ఉద్యాన అధికారులు మామిడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి అని సూచించారు.

### డిజిటల్ అసిస్టెంట్ దాడిలో

# గాయపడ్డ బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

బి.కొత్తకోట జూన్ 19 మనం న్యూస్: నిన్నటి రోజున డిజిటల్ అసిస్టెంట్ దాడిలో గాయపడ్డ బి.కొత్తకోట మండలం గండువారిపల్లి కు చెందిన బాధితుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తరఫున క్షమాపణలు తెలిపి బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించిన జిల్లా కలెక్టర్ ప్రజల పట్ల దురుసుగా ప్రవర్తించిన గుమ్మసముద్రం డిజిటల్ అసిస్టెంట్ బాబా ఫక్రుద్దీన్ పై బి.కొత్తకోట పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు పలు సెక్షన్ల కింద కేసు నమోదు. అలాగే శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి.డిజిటల్ అసిస్టెంట్ విధులనుండి తొలగించి ఎంక్వయిరీ ఆఫీసర్ గా మదనపల్లి సబ్ కలెక్టర్ వేయడం జరిగిందని తెలిపిన కలెక్టర్ప్రభుత్వం తరఫునుండి తల్లికి వందనం నిధులను వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని బాధితుల వైద్య ఖర్చులను పూర్తిగా తన సొంత నిధులను





చెల్లిస్తానని ప్రభుత్వం తరఫున పూర్తిగా అండగా ఉంటామని తెలిపిన జిల్లా కలెక్టర్. బాధితుల కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో వస్తున్నాయో లేదో అని బాధితులను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మండలంలోని సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్లను పిలిచి కౌన్సెలింగ్ ఇవ్వాలని ప్రజల పట్ల బాధ్యతహితంగా ఉండాలని ఎంపీడీవోకు తెలిపిన జిల్లా కలెక్టర్కలెక్టర్ వెంట జిల్లా ఆదనపు కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,బి.కొత్తకోట తహసిల్దార్ భావాజాన్ ఎంపీడీవో కృష్ణవేణి మండల అధికారులు ఉన్నారు.

# ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**

ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన సమస్యలను కమిషనర్ గురువారం కొర్లగుంట, సాయి విష్ణు లేఔట్, ఇఎస్ఐ హాస్పిటల్, తిరుమల బైపాస్ రోడ్డులోని ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా నిర్మాణాలు



చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాయి విష్ణు లేఔట్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ లో అన్ని నిబంధనల మేరకు ఉన్నాయా అని మరో మారు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ వద్ద మురుగు కాలువలోని చెత్తను వెంటనే తొలగించి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు అందరూ వారి వారి పరిధిలోని ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. కమిషనర్ వెంట ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# స్విమ్స్ ఆధ్వర్యంలో జికె పల్లి పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభం

**వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య**

టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో జికె పల్లి పిహెచ్ సి పరిధిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రారంభమైనట్టు వైద్యాధికారి డాక్టర్ సి.లావణ్య తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పెట్లూరు గ్రామంలో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.అదేవిధంగా, చెన్నూరు పిహెచ్ సి పరిధిలోని మిట్ట ఆత్మకూరు గ్రామంలో పింక్ బస్ ద్వారా ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తెలియజేశారు.







**పింక్ బస్సుల క్యాంపులు జరిగే ప్రదేశాలు...**

జూన్ 20న చెలికంపాడు, ఉప్పరపల్లి. జూన్ 23న వల్లివేడు, యాతలూరు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచులు జి.సక్కుబాయమ్మ, శ్రీశబరి, కార్యదర్శి ఇ.రాజేశ్వరి, స్థానిక నాయకులు బాబు నాయుడు, మధురెడ్డి, పెంచలయ్య, సూపర్వైజర్ కస్తూరి బాయి, సిహెచ్ వోలు ఆర్.మేఘన, సి.భావన, ఏఎన్ఎం పి.సిద్ధమ్మ, స్థానిక వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్‌బుక్ రాజ్యాంగం వద్దు.. అంబేద్కర్ రాజ్యాంగమే ముద్దు..!

**అప్రజాస్వామికంగా ఏతప్పు చేయని చెవిరెడ్డిని అరెస్టు చేశారు**

**చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ప్రభుత్వం కుట్రలు**

**అందులో భాగంగానే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిపైనా కేసు నమోదు**

**చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు**

**నిరసనలో పాల్గొన్న చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ**




చంద్రగిరి జూన్ 19 మనం న్యూస్: ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని.. అంభేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని చంద్రగిరిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు కార్యకర్తలు రోడ్డెక్కారు. చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అరెస్టును వ్యతిరేఖిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చెవిరెడ్డిని వెంటనే విడుదల చేయాలి.. చెవిరెడ్డిపై కూటమి ప్రభుత్వం కుట్రలు.. సిగ్గో..సిగ్గు.. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి.. జైజగన్.. అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం అప్రజాస్వామికంగా చెవిరెడ్డిని అరెస్టు చేయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. చెవిరెడ్డిని మానసికంగా దెబ్బతీయడానికి ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని, ఆయన ఈ కేసులకు భయపడే వ్యక్తి కాదన్న విషయం పోలీసులు, ప్రభుత్వ పెద్దలు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. జైలుకు వెళుతున్నామని తెలిసినా చెవిరెడ్డి సిట్ అధికారులపై మీడియా ముందు ఆరోపణలు చేయడంతో ఆయన కుమారునిపై కేసు పెట్టి నోరుమూయించే ప్రయత్నం చేశారన్నారు. అయినా సరే సిట్ అధికారులు చేసిన తప్పులను బయటపెట్టిన చెవిరెడ్డి చివర వరకు పోరాటం సాగించారన్నారు. చివరకు విమానాశ్రయంలో అరెస్టు చేసి విజయవాడకు తీసుకువెళ్లి జైలుకు తరలిస్తున్నా సరే చెవిరెడ్డి సిట్ అధికారుల అరాచకాలు, అక్రమాలను మీడియా ముందు పెట్టారన్నారు. చెవిరెడ్డిని ఎవ్వరు ఏమీ చేయలేరని, ఆయన జైలు నుంచి వచ్చేంత వరకు ఆ కుటుంబానికి తాము అండగా నిలబడతామన్నారు. చంద్రగిరిలో చెవిరెడ్డి కుటుంబం వుంటే పట్టు కోల్పోతామన్న భయంతోనే వారిని అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంకు వైఎస్ఆర్‌సీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

**ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా..?**

'మేం ఏం తప్పు చేశాం.. ప్రజలకు మంచి చేయడమా...? ఎందుకు మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఇంత అధర్మంగా పరిపాలన చేస్తారనుకోలేదు.. ధర్మం తప్పి చంద్రబాబు పాలన చేస్తున్నారు. అధికారంలోకి రాగానే మమ్మల్ని టార్గెట్ చేశారు.. ఒక ఆడబిడ్డ రోడ్డుపైకి వచ్చి మీడియా ముందు మాట్లాడుతోందంటే ఆ కుటుంబం ఎంతలా బాధింపబడిందో అర్థం చేసుకోవాలి. ప్రజలకు మంచి చేయడం తప్ప తప్పులు చేయడం మాకు తెలియదు. అయినా సరే అరెస్టు చేశారు. మేము అధికారంలో వున్నపుడు ఈ చంద్రగిరి నియోజకవర్గంలో ఒక్కరిని కూడా అరెస్టు చేసి జైలుకు పంపలేదు.. అయినా సరే వేధిస్తున్నారు.. భరిస్తాం.. ఎవ్వరు ఏం చేశారు అన్నది ప్రజలు గుర్తిస్తారు.' అంటూ చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ వెల్లడించారు. చంద్రగిరి క్లాక్‌టవర్ వద్ద నిర్వహించిన నిరసనలో పాల్గొన్న ఆమె ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చచ్చిపోయిందని కొంత సమయం మౌనం పాటించారు. అనంతరం నిరసనలో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో చంద్రగిరి,పాకాల యంపిపి లు హేమేంద్ర కుమార్ రెడ్డి,లోకనాథం, వైయస్సార్ సిపి నాయకులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి,ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి,చెవిరెడ్డి రఘునాథరెడ్డి, చిన్నియాదవ్,బొజ్జా వెంకటరత్నం,అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెంగల్రాయులు,చెంచుమోహన్ యాదవ్, మస్తాన్,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి,కేశవులు,హరిప్రసాద్ రెడ్డి,పి. చంద్రశేఖర్ రెడ్డి,శంకర్ యాదవ్,తుంటి సుధా యాదవ్, ఉమాపతి,అగరాల భాస్కర్ రెడ్డి,ఒంటి శివారెడ్డి,అజయ్, సూరి,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## భూ యజమానులకు సంతోషకర సమాచారము



(చిత్తూరు 19మనం.న్యూస్) : చిత్తూరు జిల్లా లో రీ–సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు అయిన భూ యజమానులకు సంతోషకర సమాచారము. రీ –సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు వెబ్ ల్యాండ్ 2.0 లో జాయింట్ పట్టాదారులుగా నమోదు కాబడిన భూ యజమానులు వారియొక్క భూములను విభజన చేయుటకు ప్రభుతము వారు నిర్దేశించిన 500 రూపాయల రుసుమును పూర్తిగా మినహాయించి ఉచితముగా ఈ సేవను పొందుటకు అవకాశము కల్పించియున్నారు. దీనికి గాను కేవలము నామమాత్రపు దరఖాస్తు రుసుము 50 రూపాయలను గ్రామ సచ్విాలయము నందు చెల్లించి జూన్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోనవలసినదిగా కోరుచున్నాము.

ఈ సదవకాసమును జాయింట్ పట్టాదారులు అందరూ ఉపయోగించుకొని జాయింట్ పట్టాలను విడివిడిగా విభజన చేయించు కోవలసినదిగా కోరుచున్నాము. దీనివలన ప్రభుత్వ సంక్షేమ పథకములైన "అన్నదాత సుఖీభవ" మరియు "తల్లికి వందనం" మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పదకములకు అర్హులుగా గుర్తించబడుదురు.

"అన్నదాత సుఖీభవ" పధకములో ఇబ్బంది వున్నవారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రాధాన్యత ఇవ్వబడును.

## శుక్రవారం ఎమ్మెల్యే వారి కార్యాలయంలో వినతుల స్వీకరణ



(చిత్తూరుజూన్19మనం న్యూస్,) : చిత్తూరు ఎమ్మెల్యే వారి కార్యాలయం లక్ష్మీ నగర్ కాలనీలోని ప్రజాదర్బార్ లో శుక్రవారం (20.06.2025) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీ ఆర్ఎస్)" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ప్రజలు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు హాజరుకావాలన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గంగాధర్ నెల్లూరు మండలంలోని జైన్ ఫ్యాక్టరీ నందు, కంపెనీ ప్రతినిధులతో మరియు మామిడికాయ పండించిన రైతులతో సమావేశం నిర్వహించారు.

## మృతిచెందిన హెరిటేజ్ ఉద్యోగి కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు పంపిణీ.




పీలేరు, జూన్ 19 మనం న్యూస్: హెరిటేజ్ ఫుడ్స్ ప్లాంట్‌లో ఉద్యోగిగా విధులు నిర్వహించిన మాధురి తేజేష్ ఆకస్మిక మరణంతో తీవ్ర విషాదం నెలకొంది. ఆ కుటుంబానికి బాసటగా గురువారం హెరిటేజ్ ఫుడ్స్ ఉద్యోగుల కోసంఏర్పాటు చేసిన గ్రూప్ మెడిక్లయిమ్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా మంజూరైన రూ. 23,61,000/– విలువైన ఇన్సూరెన్స్ చెక్కును, మధురితేజేష్ తల్లి గీతకి హెరిటేజ్ ఫుడ్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సాంబమూర్తి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తన ఉద్యోగుల సామాజిక భద్రతకుకట్టుబాటుతో ముందుకు సాగుతోందని ఉద్యోగుల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యత. ఇటువంటి కష్టకాలాల్లో సంస్థనుండిఅన్ని విధాలా మద్దతు అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ హెడ్ గోపాలకృష్ణ, రీజనల్ హెడ్ సర్వోత్తమ్ రెడ్డి, ఏరియా మేనేజర్ ఆదినారాయణ,టెక్నో సర్వో ఇంచార్జిరామకృష్ణ, పీలేరు హెరిటేజ్ డెయిరీ మేనేజర్ శివశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసినప్పుడే సమాజంలో మంచి పేరు వస్తుంది: ఎంఇఓ బాబ్జి



పాకాల, జూన్ 19,మనం న్యూస్:అంకితభావంతో పని చేసినప్పుడే సమాజములో మంచి పేరు వస్తుందని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. గురువారం స్థానిక యమ్.ఆర్.సి.నందు పాకాల మండలం నందు పనిచేస్తూ ఇతర మండలాలకు బదిలీ మీద వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మనం అంకిత భావంతో పని చేసినప్పుడు పేరు దానికి అదే వస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు ఉందని దానిని మనం నిలపెట్టుకోవాలని కోరారు.సమాజాన్ని మార్చే శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉందని అన్నారు. యమ్.ఈ.ఓ.2 లింగయ్య మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పదని అన్నారు. వెళ్లిన ప్రతి చోట మనం నిజాయితీగా పనిచేస్తే మంచి పేరు వస్తుందని పేర్కొన్నారు. మీరందరూ పోయిన మండలాల్లో బాగా పని చేసి మన పాకాల మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.అనంతరం బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుమార్ రెడ్డి, సుమలత, వెంకట నారాయణ చౌదరి, సీఆర్పీలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ లో విద్యార్థుల ప్రతిభ

పలమనేరు జూన్ 19 మనం న్యూస్: పలమనేర్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో, ఐ ఎన్ టి ఎస్ ఓ సెకండ్ లెవెల్ ప్రతిభా పోటీల్లో, విద్యార్థులు ప్రతిభ చాటినట్లు, ప్రిన్సిపల్ వి సుభాని తెలిపారు.ఈ మేరకు విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ...విద్యార్థి రమ్యశ్రీ గ్రాండ్ షిఫ్ట్ పొందగా, డివి.తేజేష్ రెండవ స్థానంలో నిలిచారన్నారు, 150 మంది బంగారు పతకాలు సాధించారని తెలిపారు.అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో, ఆర్ ఐ చక్రధర్, కోఆర్డినేటర్ రవి, ప్రిన్సిపల్ వి సుభాని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## యోగాంధ్ర 2025 జిల్లాస్థాయి కార్యక్రమం

**ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ లోని గవర్నర్ బంగ్లా సమీపంలోని పార్కులో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**వేయి మందితో అత్యంత ఆహ్లాదకర వాతావరణంలో యోగ కార్యక్రమం నిర్వహణ.**


బి.కొత్తకోట జూన్ 19 మనం న్యూస్:ఇందులో భాగంగా మొదట ఉదయం ఆరున్నర గంటలకు ప్రారంభమై అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, డి ఎల్ పిఓ లక్ష్మీపతి, ఏడి సర్వేయర్ భరత్, జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, తాసిల్దార్ భావజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎం ఈ ఓ రెడ్డి శేఖర్,మండల అధికారులు, డిఆర్డిఏ వెలుగు మహిళా సమాఖ్యలు, సంఘ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిగా యస్ జాఫర్



రామసముద్రం, జూన్ 19 మనం న్యూస్:రామసముద్రం మండల వ్యవసాయ అధికారిగా యస్. జాఫర్ భాద్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ వ్యవసాయ అధికారిగా పనిచేసిన మోహన్ కుమార్ చౌడేపల్లి కి బదిలీ కావడంతో, అనంతపురం జిల్లా కంబదూర్ మండలం నుండి జాఫర్ బదిలీ పై రామసముద్రం బాధ్యతలు చేపట్టారు.అనంతరం వ్యవసాయ అధికారి జాఫర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రైతులకు వచ్చే రాయితీలను, పథకాలను సక్రమముగా అందేలా చూస్తానని విధి నిర్వహణలో నిజాయితీగ పనిచేస్థానాన్ని అన్నారు.

## అమ్మవారి సేవలో సినీనటి రీతు చౌదరి



తిరుచానూరు, జూన్ 19 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సినీనటి రీతు చౌదరి గురువారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ రమేష్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## బూసి పల్లెలో రేషన్ షాపు ఏర్పాటు చేయండి

**చేస్తారని ఆశతో వెలుతున్నాం దళిత ప్రజలు**



పూతలపట్టు జూన్ 19(మనం న్యూస్):పూతలపట్టు మండలం వేపనపల్లి వంచాయంతిబూసిపల్లి దళితవాడవాగ్రామం నందు రేషన్ షాపు ఏర్పాటు చేయాలని గురువారం గ్రామస్తులు తాసిల్దార్ రమేష్ బాబుకి వినత పత్రం అందించారు ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు సానుకూలంగా స్పందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు బూసిపల్లి గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని హైకోర్టు ఆర్డర్ కూడా ఉన్నాయని వారు ఆ నివేదికను ఆయనకు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయమై నివేదికను జిల్లా స్థాయి అధికారులకు పంపిస్తామని అన్నారు అధికారుల నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే తప్పకుండా మీకు న్యాయం చేసి తప్పకుండా రేషన్ షాపు ఏర్పాటు చేస్తామని ఆయన వారికి సమాధానం చెప్పారు పేద బడుగు బలహీన వర్గాల వారికిమీరు న్యాయం చేస్తారని మేము ఆశతో ఎదురు చూస్తామని వారు ఆనందం వ్యక్తం చేశారు మీలాంటి అధికారులు ఉన్నంతకాలం మాలాంటి వారి సమస్యలు పరిష్కారం అవుతుందని బూసిపల్లి దళిత ప్రజలుఆనందం వ్యక్తం చేశారు

## కుప్పం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారికి పితృ వియోగం





కుప్పం జూన్19 మనం న్యూస్: కుప్పం నియోజకవర్గ సంబంధించి ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారి తండ్రి కంచర్ల రామయ్య కొద్దిసేపటి క్రితం తుదిశ్వాస విడిచారుకొద్దిగా కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం స్వర్గస్తులైనారు.ప్రకాశం జిల్లా ఈనాడు విలేఖరి గా వృత్తి జీవితాన్ని ప్రారంభించిన రామయ్య తర్వాతి కాలంలో హైదరాబాద్ లో ఈనాడు సెక్రెటేరియట్ వార్తలు కవర్ చేసేవారు స్వర్గీయ ఎన్టీఆర్ గారి ప్రోత్సాహం తో ఈనాడు లో ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి అడుగుపెట్టారుప్రకాశం జిల్లా కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి తెదేపా అభ్యర్థి గా పోటీ చేసే అవకాశాన్ని తృటిలో కోల్పోయారు.కందుకూరు లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ని స్థాపించి వేలాది మంది గ్రామీణ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను అందించారుకందుకూరు లో జరిగే సామాజిక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా నిలిచేవారు రామయ్య గారికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారురామయ్య గారి అంత్యక్రియలు శనివారం ఉదయం 10 గం లకు కందుకూరు లో జరుగుతాయని తెలిపారు.

# ప్రభుత్వ ఆదేశాల మేర మద్దతు ధర అందిస్తాం

**టోకెన్ పద్ధతి ద్వారా వ్యాపారులకు మరియు పల్ప్ యూనిట్లకు సరుకు అందజేయబడుతుంది**

**మామిడి రైతులకు నష్టం వాటిల్లకుండా చివరి కే జి వరకు మామిడి కొనుగోలు : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**





బంగారుపాలెం., జూన్ 19మనం న్యూస్ జిల్లాలో పండించేమామిడికి చిట్టచివరి కాయ అమ్ముడుపోయే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రభుత్వం అందించే 4 రూపాయలుమద్దతు ధర సబ్సిడీ రూపంలో రైతు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాకు జమ చేయడం జరుగుతుందనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ లో మామిడి మండి యాజమానులు, రైతులతో మామిడి మద్దతు ధర పై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ తోతాపురి మామిడిని చివరి కేజీ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులు ఆందోళన చెంది పక్వానికి రాక మునుపే మామిడి కాయలను గుజ్జు పరిశ్రమలకు తరలించవద్దని సూచించారు. మండలాల్లో గ్రామ సభల ద్వారా మామిడి అమ్మకం పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు ట్రేడర్స్ పైన ఆధార పడవద్దు. చిన్న సన్నకారు మామిడికాయ రైతులు పక్వానికి వచ్చిన మామిడికాయలని కంపెనీలకు తరలించాలని రైతులకు పిలుపునిచ్చారు. క్రిష్ణగిరికి జిల్లా అధికారుల కమిటీతో ఒక బృందం పంపడం జరిగిందని అక్కడ కొనుగోలు ఎలా జరుగుతున్నాయి వాటిని ఎలా అమలు చేస్తున్నారు రైతులకు ఎలాంటి రుసుము అందజేస్తున్నారు తెలుసుకోవడానికి బృందం పంపడం జరిగిందని రెండు రోజుల్లో బృందం నివేదికలు అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో తోటాపురి రైతులు ఫ్యాక్టరీలకు అమ్మిన, వర్తకులకు మామిడికాయల అమ్మిన, భూమి పైన ఉన్న మామిడి పంటని వర్తకులు అమ్మిన వారికి ప్రభుత్వం తరఫున కిలోకి నాలుగు రూపాయలు సబ్సిడీ అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు మామిడి రైతులకు సలహాలు, సూచనల కొరకు ప్రాసెసింగ్ యూనిట్ల వద్ద షిఫ్ట్ ల వారీగా ప్రభుత్వ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. మన జిల్లాలో మామిడి పండించే రైతులు ఎటువంటి ఇబ్బంది పడకూడదని, ముఖ్య మంత్రి వర్యుల నిర్ణయం మేరకు ప్రతి రైతుకు కేజీ కి రూ.4 చొప్పున వారికి మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

చిత్తూరు జిల్లాకు చెందిన వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఉద్యోగులను, తాహసిల్దార్లను పెట్టి ఎక్కడెక్కడ ఎంత మామిడి వస్తుంది, ఏ వ్యాపారి కొంటున్నారు, ఎటువైపు వెళ్తుంది, ఏ రైతు నుండి కొన్నారు తదితర వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా రైతులకు మనదగ్గర పండేటటువంటి మామిడి కాయలకు చిట్టచివరి దాకా జూన్ మొదటి వారం నుండి జూలై, ఆగస్టు నెల చివరి కాయ వరకు ఎంత పంట వస్తుందో దానంతటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.

ప్రభుత్వం వారు అందించే 4 రూపాయల మద్దతు ధర ఆగిపోతుందనే అపోహ వలన ఎక్కువ మంది రైతులు పంటని కోత చేసి త్వరగా మార్కెట్ లోకి తీసుకొస్తున్నారని, పల్ప్ యూనిట్ యొక్క స్టోరేజ్ సామర్థ్యం, ప్రాసెసింగ్ సామర్థ్యానికి మించి మనము తీసుకెళ్తే అక్కడ వెయిటింగ్ టైమ్ పెరుగుతుందన్నారు. దానిని నివారించడానికి మామిడి రైతులందరూ నెమ్మదిగా పక్వానికి వచ్చినటువంటి కాయలను మాత్రమే తీసుకురావాలని, ఆగస్టు మొదటి వారం వరకు చివరి కాయవరకు ప్రభుత్వం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉద్యాన వాన శాఖ ద్వారా ఏ ఏ రైతు పంట ఎప్పుడు కోతకు వస్తుందో నిర్ణయించి వాటిని వ్యాపారులతో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటివరకు వివిధ ఫ్యాక్టరీలలో 60 వేల మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయి. జిల్లాలోని అన్ని ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయని తెలిపారు, ఫ్యాక్టరీలు రాంపులు వద్ద ధరలు పట్టిక తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మన మామిడి పంటను ఇతర రాష్ట్రాలు పంపడానికి కూడా చర్యలు చేపట్టడం జరుగుతుందని, గుజరాత్ బలగామ మార్కెట్ ప్రదేశాలలో తరలించడానికి ప్రభుత్వం అనుమతి తీసుకుని ఎగుమతి చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, మార్కెటింగ్ ఏడి పరమేశ్వరం ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో తెలంగాణ కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్






తిరుమల, జూన్ 19, మనం న్యూస్: తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు తెలంగాణ కార్మిక,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. వీరికి ముందుగా టిటిడి అధికారులు దర్శన ఏర్పాట్లు చేసారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా, టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వెలుపల తెలంగాణ మంత్రి మీడియాతో మాట్లాడుతూ, నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం శ్రీవారి ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలని సంక్షేమ పథకాలు అమలు కావాలని శ్రీవారిని ప్రార్థించినట్టు తెలిపారు. ఇంద్రమ్మ ఇల్లు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని, ఇందిరమ్మ పక్కా ఇల్లు కట్టిస్తే 12 ఏళ్ల తెలంగాణ ప్రజల కల నెరవేరుతుందని వారు అభిప్రాయపడ్డారు. రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాజు ఆరోగ్యశ్రీ, సన్న బియ్యం వితరణతో ప్రజలు సంతోషంగా ఉన్నారని మంత్రి వివేక్ తెలిపారు.

## క్రీడాకారులకు పట్టుదల క్రమశిక్షణ అవసరం: జగన్నాదం

**బ్యాడ్మింటన్ పోటీలలో తిరుపతి క్రీడాకారుల హవా**

**శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ : కృష్ణయ్య**





తిరుపతి జూన్ 19 మనం న్యూస్ : ప్రతి క్రీడాకారులకు పట్టుదల క్రమశిక్షణ తో కూడిన శిక్షణ అవసరమని తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు వేలూరు జగన్నాథం అన్నారు. గురువారం స్థానిక శివ జ్యోతి నగర్ లోని శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు అండర్ 13 బ్యాడ్మింటన్ పోటీలలో జిల్లాస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ మెమెంటోలు సాధించిన క్రీడాకారులను ప్రోత్సహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు జగన్నాథం మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారులు పట్టుదల క్రమశిక్షణ తో లక్ష్యం సాధించాలని, నిద్ర లేవగానే తల్లితండ్రుల పాదాలకు నమస్కరించుకోవాలని అలాగే కనిపించే దేవుడు సూర్యుడు, సూర్య నమస్కారాలు చేసి దినచర్య మొదలు పెట్టారని అన్నారు . క్రీడాకారులుగా మీరు సాధించిన పథకాలు మీకే కాదు నీ తోటి కరుణాకర్లకు మీ పాఠశాలకు మీ తల్లిదండ్రులకు జిల్లాకు పేరు తీసుకొచ్చారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మీకు భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొంది శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీకి, తిరుపతికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని వారి ఆశీర్వదించారు . ఈ సందర్భంగా శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింట అకాడమీ నిర్వాహకులు కోచ్ బి. కృష్ణయ్య మాట్లాడుతూ అండర్ 13 పోటీలలో సింగిల్స్ లితిక్ కృష్ణ సిల్వర్ మెడల్ సాధించారని అలాగే అండర్ 13 డబుల్స్ లో పి మహిత్ రెడ్డి మరియు వి. కృతిక్ గెలుపొంది జిల్లా స్థాయి పోటీలు నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని రాష్ట్రస్థాయి క్రీడలలో శ్రీ ద్రోణాచార్య బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ , తేజశ్రీ , రోహిత్ బాబు , మహేష్ , పెరుమాళ్ క్రీడాకారులు పాల్గొన్నారు .

## నేను భయంకి భయపడని లోకేష్ ఆర్మీ ఆత్మాహుతి బృంద సభ్యుడిని

**ప్రజాస్వామ్య రేఖను ఎప్పుడూ దాటను, అది నారా లోకేష్**

**చంద్రబాబు నాయకత్వానికి నిబద్ధత!" డా. కొడురు బాల సుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధికార ప్రతినిధి**



తిరుపతి,19 జూన్ 2025: ఈరోజు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన విలేకరుల సమావేశంలో చేసిన అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలను డా. కొడురు బాల సుబ్రహ్మణ్యం తీవ్రంగా ఖండించారు. తాను ఏ విధంగానూ ఇలాంటి మాటలకో, బెదిరింపులకో భయపడే వాడిని కాదని, ప్రజాస్వామ్యాన్ని దాటి ఏ ఒక్క అడుగు కూడా వేయనని ఆయన స్పష్టం చేశారు."నేను నారా లోకేష్ ఆత్మాహుతి బృంద సభ్యుడిని %–% భయంకి భయపడని వాడిని. నేను ఏ పరిస్థితుల్లోనూ ప్రజాస్వామ్యాన్ని దాటి పోను. ఇది నారా లోకేష్ మరియు చంద్రబాబు నాయుడు నాయకత్వానికి నేను ఇచ్చిన నిబద్ధత," అని డా. బాల సుబ్రహ్మణ్యం గర్వంగా తెలిపారు.జగన్ రెడ్డి మున్సిపల్ ఉప ఎన్నికలపై చేసిన అసత్య ఆరోపణలు పూర్తిగా తప్పుడు వగా ఖండిస్తూ, "ఇది %ూ=ఞా% ప్రభుత్వం కాదు %–% కార్పొరేటర్లను అపహరించడం, ఓటర్లను బెదిరించడం, నకిలీ ఏకగ్రీవాలు చేయడం మా పార్టీ విధానం కాదు. టీడీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తూ నడుస్తుంది," అని ఆయన తేల్చిచెప్పారు.సాక్షి కార్యాలయ ఘటన గురించి మాట్లాడుతూ, "అది సామాన్య ప్రజల, ముఖ్యంగా మహిళల మనోభావాలకు తీవ్రంగా తాకిన అంశం. మహిళలను వేశ్యలుగా అభివర్ణించిన %ూ=ఞా% నేతల తప్పుడు మాటలే ప్రజల ఆగ్రహానికి కారణమయ్యాయి," అని పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యంపై మాట్లాడటమే విడ్డూరం. మీ కాలంలో ఎలా ఎన్నికలు జరిగాయో ప్రజలకు చాలా బాగా తెలుసు. రాజరెడ్డి రాజ్యంగా పాలించి ఇప్పుడు నైతికత మీద ఉపదేశాలు ఇవ్వడం ఎందుకు?" అని డా. బాల ప్రశ్నించారు.తన పేరు పొలిటికల్ స్టంట్ కోసం వాడడమే జగన్ గారి నీచ రాజకీయాల ముద్రగా అభివర్ణిస్తూ, "వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు మీద నిరాశతో, నిర్దిష్ట కార్యాచరణ లేక అబద్ధాలపై బతుకుతుంది," అని ఎద్దేవా చేశారు.

## శనివారం కలెక్టరేట్ వద్ద మామిడి రైతుల నిరసన

**ప్రభుత్వం ప్రకటించిన ధర 8o4 నేటికీ అమలు కాని వై నం**

**ఫ్యాక్టరీలు, రాంపుల వద్ద, ధరల పట్టిక ఊసే లేదు.**


**అన్లోడింగ్ కు పైరవీలు, మితిమీరిన రాజకీయ జోక్యం.**

**అచేతనమైన, ఉధ్యాన శాఖ..**

**సియం,వ్యవసాయశాఖ మంత్రిల ప్రకటన ఉత్తుత్తేనా!**



తిరుపతి జూన్19 మనం న్యూస్: మామిడి రైతులను ఆదుకోవడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి మాటలకు కూడా విలువ లేకుండా పోయిందని దీనికి నిరసనగా కలెక్టరేట్ వద్ద శనివారం 21తేదీ న సత్యాగ్రహం నిర్వహిస్తున్న ట్లు మామిడి రైతుల సంక్షేమ సంఘం కన్వీనర్ లు,, డా. టి. జనార్దన్,, ఎస్. ఆనంద నాయుడులు పేర్కొన్నారు.. గురువారం మునీశ్వర్ రెడ్డి అధ్యక్షతన మామిడి రైతుల సంక్షేమ సంఘం కమిటీ జూమ్ మీటింగ్ నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా మామిడి రైతులను గుజ్జు యజమానులు, రాంపుల నిర్వాహకులు, ఒకవైపున నరకయాతన చూపిస్తుంటే, జిల్లా యంత్రాంగం సమన్వయం చేసి హేతుబద్ధంగా క్రమబద్ధీకరించి ప్రభుత్వ నిర్ణయం అమలు చేయాల్సి ఉండగా పూర్తిగా చేతులెత్తేయడం దారుణమన్నారు.. జిల్లాలో ఇప్పటివరకు ప్రభుత్వ ఉత్తర్వు మేరకు ఫ్యాక్టరీ యజమానులు గాని, రాంపుల వద్ద గాని, ధరల పట్టిక ప్రదర్శించకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ఖాతరుచేయని , ఫ్యాక్టరీల లైసెన్సు కనీసం కనీసం ఇద్దరివి రద్దు చేయమని పదేపదే విజ్ఞప్తి చేసినా అధికారులకు చెవికెక్కక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అమరావతిలో నిన్న సీఎం జరిపిన సమీక్షా సమావేశంలో సైతం 8 o4 =12 వేల రూ ధర కచ్చితంగా మామిడి కి కల్పిస్తామని స్పష్టంచేసినా జిల్లాలో ఎక్కడా నేటికీ అమలు కాకపోవడంలో ఔచిత్యమేమిటని వారు ప్రశ్నించారు. చివరకు మామిడి ఫ్యాక్టరీల వద్ద అన్లోడింగ్ సైతం పూర్తిగా, రాజకీయ జోక్యం , మితిమీరిన పైరవీలతో , సామాన్య రైతులకు దిక్కు తోచని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోయారు. ప్రభుత్వం నకు చిత్తశుద్ధి వుంటే,, పల్ప్ నిల్వలను సైతం కొనుగోలు చేసి సంక్షేమ పథకాలకు అందజేయాలని,కిలో కు రు12వేలు మామిడి కి ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసికోవాలని డిమాండ్ చేశారు.. లేనిచో ఉద్యమం ఉధృతం చేయడం తో పాటు న్యాయ పోరాటానికి సైతం వెనకాడ బోమని హెచ్చరించారు..ఈ సమావేశం లో హరిబాబు చౌదరి,, ఉమాపతినాయుడు,, సంజీవ రెడ్డి,, భారతి,,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముగిసిన సుందరరాజస్వామి అవతార మహోత్సవాలు

తిరుచానూరు, జూన్ 19 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు గురువారం అవతార మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో వైభవంగా అభిషేకం నిర్వహించారు. స్వామి వారి అభిషేకంలో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణస్వామివారి ముఖమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారు గరుడ వాహనంపై దర్శనమిస్తూ ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, విఐ రాము, ఇన్స్పెక్టర్లు సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు, అర్చకులు బాబు స్వామి ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన సదస్సు



చిన్నగొట్టిగల్లు జూన్ 19మనం న్యూస్: చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఉచిత క్యాన్సర్ టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అడ్వాన్డైజర్ రీసెర్చ్ టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం స్థానిక భాకారపేటలో కోఆర్డినేటర్ కుమారి మాట్లాడుతూ నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచితంగా బీపీ షుగర్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నటు అయితే అలాంటి వారికి టాటా ట్రస్ట్ స్కానింగ్ ఉచితంగా వైద్య సేవలను తిరుపతి అలిపిరి జూపార్కులకు దగ్గరలో ఉన్న క్యాన్సర్ హాస్పిటల్ నందు అతి తక్కువ ఫీజుతో ప్రజలకు వైద్య సేవలు అందజేస్తామని తెలియజేశారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ హేమంత్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరం నాయుడు కు ఘన సన్మానం



సోమల జూన్19మనం న్యూస్: కొల్లా వెంకట్రామానాయుడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జీ. గంగాధర్ నాయుడు ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలికలు) పుంగనూరుకు బదిలీ అయ్యారు. ఈ క్రమంలో సోమల ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రిన్సిపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా కళాశాల ను వీడుతున్నందుకు కొంత బాధగా ఉందని తెలియజేశారు. తనకు సహాయ సహకారాలు అందించినటువంటి అధ్యాపక మిత్రులకు మరియు సోమల మండల పత్రిక విలేకరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యాపక మిత్రులు ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు పట్ల వారికున్న ప్రేమను ఆప్యాయతను తెలియజేస్తూ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వ్యవస్థాపకులు కొల్లా కోటేశ్వరరావు మాట్లాడుతూ గంగాధర్ నాయుడు మంచి మనిషి అని ,కళాశాల అభివృద్ధికి తన సాయి శక్తుల కృషి చేశారని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ లా సెట్ ప్రవేశ పరీక్షలో పీలేరు విద్యార్థినికి రాష్ట్ర ప్రథమ ర్యాంకు.



పీలేరు జూన్ 19 మనం న్యూస్: ఏపీ లా సెట్ 2025 ప్రవేశ పరీక్షలో పీలేరుకు చెందిన పల్లపు గిరీష్మ రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించింది. పీలేరులో న్యాయవాదిగా పనిచేస్తున్న ముదుపులు వేముల రాయలవారిపల్లెకు చెందిన పల్లపు జయశంకర్ కుమార్తె అయిన గిరీష్మ పీలేరు లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సీఈసీ గ్రూపులో ఇంటర్ అభ్యసించింది. రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు వెలువరించిన లాసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో 107 మార్కులు సాధించి ఆమె ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించిన గిరీష్మ ఇంటిలో ఆమె తల్లిదండ్రులు, బంధువులు, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

## వనజాక్షి మృతదేహానికి నివాళులర్పించిన కిషన్ చందు



వెదురు కుప్పం. మనం న్యూస్ జూన్ 19 :వెదురుకుప్పం మండలం ఇనాం కొత్తూరు పంచాయతి, దామర కుప్పం గ్రామానికి చెందిన వనజాక్షి భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మీ కుటుంబానికి అండగా ఉంటానని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, ఇనాం కొత్తూరు సర్పంచ్ మోహన్ రెడ్డి, చెంగలరాయలు, యోగేశ్వర్, మురళి రెడ్డి మరియు లోకేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లం వరమునిమృతి.



శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్. కొండమిట్టలో అల్లం వరముని గురువారం అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారులు రాఘవులు, గణేష్ పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వైయస్సార్సీపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, తదితరులు సంతాపం తెలియజేశారు.

## అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామికి టీటీడీ చిన్న మర్యాద



తిరుమల,జూన్ 19,మనం న్యూస్: కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కర్ణాటక రాష్ట్రం మైసూర్ కు చెందిన అవధూత దత్త పీఠం వ్యవస్థాపకులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ గురువారం ఉదయం స్వామివారి నైవేద్య విరామసమయం అనంతరం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయం మహాద్వారం వద్దకు చేరుకున్న వీరికి టిటిడి అదనపు కార్యనిర్వాహణాధికారి సి. హెచ్. వెంకయ్య చౌదరి మరియు టిటిడి అధికారులు ఇస్తికపాల్ స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో టిటిడి అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## నరహంతకుడు మాజీ ముఖ్యమంత్రి జగన్

### ఎస్టీసెల్ సుబ్బయ్య



శ్రీకాళహస్తి జూన్ 19, మనం న్యూస్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు అనుకున్నాం కానీ సొంత కార్యకర్త నరుకుతాను అంటే నరకడం తప్పు కాదు మంచిదని ప్రోత్సహించడం చాలా విడ్డూరం ఇలాంటి హత్య రాజకీయాలకు తెరలేపడం పద్ధతి కాదు జగన్ గారు తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చాలా క్రమశిక్షణతో సద్భావంతో ముందుకు పోతున్నాం మా అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కన్నుకుమూసి కన్ను తెరిసే రెప్పపాటుకు వేళ్ళవేస్తే మంచి వైసీపీ కార్యకర్తలను ఒక్కడు మిగలడు అలాంటి నరహంతకు రాజకీయాలు మా తెలుగుదేశం పార్టీలోనే లేదు మీకు ముందుగానే హెచ్చరిస్తున్నాం జగన్మోహన్ రెడ్డి మీలాంటి నాయకుడు అలాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే ఇంకా మేము కూడా ఊరుకునేది లేదన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శవ రాజకీయాలు అనుకున్నాం కానీ సొంత కార్యకర్త నరుకుతాను అంటే నరకడం తప్పు కాదు మంచిదని ప్రోత్సహించడం చాలా విడ్డూరం ఇలాంటి హత్య రాజకీయాలకు తెరలేపడం పద్ధతి కాదు జగన్ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చాలా క్రమశిక్షణతో సద్భావంతో ముందుకు పోతున్నాం మా అధినాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కన్నుకుమూసి కన్ను తెరిసే రెప్పపాటుకు వేళ్ళవేస్తే మంచి వైసీపీ కార్యకర్తలను ఒక్కడు మిగలడు అలాంటి నరహంతకు రాజకీయాలు మా తెలుగుదేశం పార్టీలోనే లేదు మీకు ముందుగానే హెచ్చరిస్తున్నాం జగన్మోహన్ రెడ్డి మీలాంటి నాయకుడు అలాంటి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తే ఇంకా మేము కూడా ఊరుకునేది లేదు

## టీడీపీ బాలకృష్ణ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దంపతులు.



శ్రీకాళహస్తి రూరల్, జూన్ 19,మనం న్యూస్. మండలంలోని పాగాలి తెలుగుదేశం పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి తీవ్ర అనారోగ్యంతో అమరా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, రిషితా రెడ్డిలు గురువారం వారిని హాస్పిటల్ లో పరామర్శించారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుక.



శ్రీకాళహస్తి, జూన్ 19,మనం న్యూస్: లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలనుతలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం శ్రీకాళహస్తి పట్టణం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకొని ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూతలపట్టు నియోజకవర్గం జనసేన నాయకుల ఆత్మీయ కలయిక.



బంగారు పాల్యం యాదమరి జూన్ 19. మనం న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో జనసేన పార్టీ బలోపేతం దిశగా అడుగులు వేయాలని,ఇదే విషయంపై చర్చించడానికి గురువారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. దీనిపై అతి త్వరలో మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహించాలని జనసేన నాయకులు తెలిపారు. గురువారం యాదమరి మండల పరిధిలోని ఒక ప్రైవేట్ హోటల్లో సమావేశం ఏర్పాటు చేసి అందులో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీలు ఏపీ శివయ్య, నెహ్రూ రాయల్,జిల్లా నాయకులు ఎం. మహేష్ స్వేరో,యాదమరి మండల అధ్యక్షులు కుమార్,పూతలపట్టు మండల అధ్యక్షులు మనోహర్, బంగారుపాళ్యం జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్, తవణంపల్లి జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లుఏచిన్నా,సెక్రటరీ ఉదయ్ కుమార్, చీకూరిపల్లి కిషోర్ రాయల్,చంద్రబాబు,ఢిల్లీ సుల్తాన్,అజిత్ శ్రీరాములు, ప్రభాకర్, బబ్లూ,పవన్ బోయపాటి, యువరాజ్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం నూతన వధూవరులకు గృహోపకరణాలు అందజేసిన మాజీ ఎమ్మెల్యే




శ్రీకాళహస్తి జూన్ 19 మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మైనార్టీ నూతన వధూవరులను ఆశీర్వదించి గృహోపకరణాలు మంచము పరుపు బీరువా ను శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వైయస్సార్సీపి మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ నూతన వధూవరులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు గోర, గౌస్ బాష, ఫజల్, అస్లా, నియోజవర్గం వైఎస్ఆర్సిపి యువజన సంఘం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, పులి రామచంద్రయ్య, పెరుమాళ్ చౌదరి,

## ఉచిత కంటి ఆపరేషన్ కు విశేష స్పందన



చౌడేపల్లి జూన్ 19 మనం న్యూస్: స్థానిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది ఎంఎన్ ఆసుపత్రి చెన్నై వారిచే జరిగిన ఈ శిబిరంలో మొత్తం 35 మంది హాజరుకాగా 12 మంది ఆపరేషన్కు ఎంపికైనట్లు వైద్యాధికారి పవన్ కుమార్ తెలిపారు కంటి పరీక్షలు నిర్వహించి పలువురికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో కంటి వైద్య నిపుణులు రహంతుల్లా ఖాన్ ఎంఎన్ ఆసుపత్రి స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

## సొంత ఇంటి కలలు నెరవేర్చిన మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి



చౌడేపల్లి జూన్ 19 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి చొరవతో ఇంటి కల నెరవేరింది మండలంలోని చింతమాకుల పల్లి పంచాయతీ బయపల్లికి చెందిన గంగులప్ప కుటుంబం 2 దశాబ్దాలుగా సొంత ఇంటి కోసం కలవరిస్తోంది అదే గ్రామానికి ఓ కార్యక్రమ నిమిత్తం వెళ్లిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి గంగులప్ప కుమారుడు ప్రదీప్ కోడలు హేమలు తమకు రెండు దశాబ్దాలుగా ఇల్లు లేదని పూరిగుడిసెలోనే జీవిస్తున్నామని అనడంతో గుండె చెదిరిన గువ్వల రమేష్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారితో సంప్రదింపులు జరిపి వారికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా చేశాడు తాము అడిగిన వెంటనే చిరకాల స్వప్నమైన పక్కా ఇల్లు మంజూరు చేయించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి ఆ నిరుపేద కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది పార్టీలు మారిన పాలకులు మారిన ఇప్పటివరకు ఆ ఇంటికి పక్కా ఇల్లు మంజూరు కాలేదని టిడిపి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి తర్వాత ఇల్లు మంజూరు చేసినందుకు గ్రామస్తులందరూ నాయకుడంటే ఇలా ఉండాలి అనుకోవడం వినిపించింది

## టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇంట దశదిన కార్యక్రమానికి హాజరైన చల్లా బాబు



చౌడేపల్లి జూన్ 19 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య సతీమణి మునిరత్నమ్మ దశదిన కార్యక్రమానికి పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డిలు హాజరయ్యారు దివంగత మునిరత్నమ్మ చిత్రపటానికి పూలమాలవేసి వారి ఇరువురు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే నాయకుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించండి





చౌడేపల్లి జూన్ 19 మనం న్యూస్: జాతి నాయకుల విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని జిల్లా ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట్ యాదవ్ తహసిల్దార్ పార్వతిని కోరారు నూతనంగా వచ్చిన రెవెన్యూ అధికారి పార్వతి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన విగ్రహాల కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు చౌడేపల్లి మండల కేంద్రం చౌడేపల్లి నందు ప్రధాన కూడలి బస్టాండు నందు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు స్థాపించడానికి అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి 29 ఏ చింతమకులపల్లి కూడలియందు, కాగతి గ్రామ పంచాయతీ పెద్దూరు కూడలి నందు అలాగే దిగువపల్లి గ్రామపంచాయతీ కొలింపల్లి కూడలియందు మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల స్థాపన కొరకు స్థలం కేటాయించవలసింది రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు సురేష్ మరియు కార్తీక్ పాల్గొనడం జరిగింది.

## డిగ్రీ విద్యార్థికి చేయూత అందించిన బాలగుర్రప్ప



తిరుపతి జూన్19 మనం న్యూస్: శ్రీవేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో తృతీయ సంవత్సరం బి.కాం కంప్యూటర్ సైన్స్ చదువుతున్న పేద విద్యార్థి "యం. వినయ్ యాదవ్"కు గీత గోవిందం సేవా సమితి ఆధ్వర్యంలో ఒక సంవత్సరం ఫీజు ను కళాశాలకు చెల్లించారు.బాలగుర్రప్ప వాలంటరీ సేవలు అందిస్తు,అదే కళాశాలలో 1972-1975సంవత్సరంలో పూర్వ విద్యార్థి శ్రీ చిట్టిబోయిన.బాల గుర్రప్ప యాదవ్ విశ్రాంత సిటిఓ ,గీతా గోవిందం సేవా సమితి తరుపున,ఈ సంవత్సరం కోర్సుపూర్తి ఫీజు రు.10845 కట్టి,తన వంతు చేయూతనందించారు.




## పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి.

**ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న పనిగంటలకు విలువ ఇవ్వండి.**

**ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ ఆశా కార్యకర్తలకు పిలుపు.**

కడప జూన్ 19 :అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రాష్ట్రంలో 10 గంటలకు పెంచడాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ కడప జిల్లా సమితి అధ్యక్షురాలు యు. మరియమ్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోచి పెట్టుబడిదారి వర్గాలకు ఊడిగం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సమర్థిస్తూ రాష్ట్ర క్యాబినెట్ సమావేశం తీసుకున్న పది గంటల పని విధానాన్ని తక్షణము ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే స్కీమ్ వర్కర్ల లో పనిచేస్తున్నటువంటి ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులు పని ఒత్తిడితో అనారోగ్యానికి గురై మరణాల బారిన పడుతున్నారని అన్నారు. అమెరికా దేశం చికాగో నగరంలో పనిగంటల కోసం ప్రాణాలు అర్పించిన వేలాది మంది కార్మికుల ప్రాణ త్యాగాలకు విలువనివ్వకుండా త్యాగాలు చేయని వారికి ప్రాణ త్యాగాల విలువ తెలియదన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం 10 విధానాన్ని ఉపసంహ రించు కోవాలని డిమాండ్ చేశారు. 20వ తేదీ పని గంటల పని దినాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కడప జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ఏఐటీయూసీ నాయకులతో కలిసి నిరసన ధర్నా కార్యక్రమాలలో ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కోశాధికారి సి అమ్ములు, జిల్లా నాయకురాలు ఒంటిమిట్ట సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## 19 వ రోజు యోగేంద్ర



కడప జూన్ 18: ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల19వ రోజ యోగాంధ్ర కడప పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్. జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో 19వరోజు యోగాంధ్ర గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది, యోగా గురువు, తెలుగు అధ్యాపకులు చంద్రమౌళి అమృత రాజు , విద్యార్థినీ విద్యార్థుల యోగాసనములు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. యోగాంధ్ర లో భాగంగా ఆసనాలు విద్యార్థులతో వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ అధ్యాపకులు హబీబుల్లా, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ రాజారావు, శ్రీరాములు రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి , సుజాత, పద్మావతి, రోజమ్మ, సుధాకర్ రాజా అధ్యాపకులు ,హరికృష్ణ, విద్యావతి, తదితర అధ్యాపకులతో పాటు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.


## పిల్లలకు మంచి భవిష్యత్తు మంచి విద్యతోనే సాధ్యం

**జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి**



కడప జూన్ 19 : మన దగ్గర ఎంత సంపద ఉన్న దాని దొంగలించవచ్చు కానీ దొంగతనం చేయలేని సంపద ఒక విద్య మాత్రమే అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన జె.ఎస్.ఓ.ఎస్. వ్యవస్థాపకుడు శివారెడ్డి అన్నారు. జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో కడప స్థానిక ప్రకాష్ నగర్ లో గత మే 1వ తేదీ నుండి నిర్వహించిన సమ్మర్ ఎడ్యుకేషనల్ క్యాంప్-2025 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ క్యాంప్ ద్వారా చిన్నారులలో నుతన ఆలోచనలు, జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించడానికి కృషిచేసిన జేబివిఎస్ సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేబివిఎస్ ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్ అయిన ఎం అశోక్ మాట్లాడుతూ ఒక విద్యార్థి చదువుకుంటే ఒక తరాన్ని మార్చగలిగే శక్తి ఆ విద్యార్థికి వస్తుందని కావున విద్యను ఎవరు దూరం చేసుకోకుండా చిన్నపిల్లల నుండే విద్యను సరైన మార్గంలో అభ్యసించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలెంటెన్స్ సుబ్బయ్య, ప్రేమానందం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విష్ణు, భాస్కర్, భవాని తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## లక్కాకుల శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



రైల్వేకోడూరు జూన్ 19: రైల్వేకోడూరు:ఈరోజు మధ్యాహ్నం మైసూరువారిపల్లి గ్రామంలో లక్కాకుల శ్రీనివాసులు పెద్దకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి%ఁ%నియోజకవర్గ ఇంచార్జి%ఁ%మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి,సర్పంచ్ హరికృష్ణ రెడ్డి,ఎంపీటీసీ మహేష్ రెడ్డి,నందభాల,వెంకట్ రెడ్డి,రాజబోయిన కిరణ్ తదితరులు పాల్గొని ఆయనకు నివాళు లర్పించారు.

### సికిల్ సెల్ అనీమియా పై ప్రతీ ఒక్కరికి

# అవగాహన అవసరం.అదనపు డి. ఎం. హెచ్. ఓ. డాక్టర్ .శైలజ






రాయచోటి, జూన్ 19, మనం న్యూస్: సికిల్ సెల్ అనీమియా పై ప్రతీ ఒక్క పౌరుడు అవగాహన కలిగి ప్రజలు అందరు సికిల్ సెల్ అనీమియా రక్త పరీక్షలు చేయించుకోవాలని అన్నమయ్య జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శైలజ అన్నారు.ప్రపంచ సికిల్ సెల్ అనీమియా దినోత్సవం జూన్ 19వ తేదీ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రం రాయచోటి లోని ఏ. పి. ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల నందు విద్యార్థుల కు సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పించి కరత్రాలు పంపిణీ చెసారు మరియు రక్తపరీక్షలు 170 మందికి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శైలజ మాట్లాడుచు ఈ వ్యాధి వారస్వతంగా వచ్చే ఎర్ర రక్తకణము ల వ్యాధి. ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి జన్యుపరంగా పిల్లలకు వస్తుంది అన్నారు. జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శేఖర్ మాట్లాడుచు సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి లక్షణాలు రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగు లోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడం లో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భ ధారణ సమయం లో సమస్యలు, అవయవ వైపల్యం, పెరుగుదల సమస్యలు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క చుక్క రక్తం తో పరీక్ష చేసుకోవచ్చు. సున్నా నుండి 40సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐతే హైడ్రాక్సీ యూరియా మాత్రలు తో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అవసరం ఐతే రక్తం ఎక్కించాలిసి వస్తుంది. వ్యాధి యొక్క స్థాయి ని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనంతరం డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ నినాదలు చేయిస్తూ ర్యాలీ పాఠశాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించి విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సీక్కెల్ సెల్ అనిమియా అదనపు నోడల్ అధికారి డాక్టర్ నరేష్,యు. పి. హెచ్. సి. వైద్యులు వైద్యులు డాక్టర్ అబ్దుల్ లతీఫ్, డాక్టర్ హాజరా మరిన్,డి. పి. సి. చెన్నారెడ్డి,హెల్త్ సూపెర్వైజర్ శ్రీనివాసులు, నూరజహాన్, ఏ. ఎన్. ఎమ్ లు, ఆశాకార్యకర్తలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### భారత దేశ రాజకీయ చరిత్రలో ఏ నాయకుడు చేయనటువంటి

# అభివృద్ధినీ సంస్కరణలను తన కష్టార్జితాన్ని 9.6 కోట్లు ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు

**తీసుకున్న ఏడాదిలోపే ప్రజల కష్టాల కోసం సాయం చేసిన గొప్ప నాయకుడు పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్.**





మదనపల్లె, జూన్ 19,మనం న్యూస్: ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుని ఏడాదిలోపు తన కష్టార్జితం 9 కోట్ల 60 లక్షలు సాయం అందించిన పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న ఏడాదిలోపు ఒకే రోజు 12 వేల గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పిన ఘనత పవన్ కళ్యాణ్ ది గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో వేసిన రోడ్లు కాలువలు గోకులాలు అంతకు రెండు మూడు రెట్లు ఎక్కువ కేవలం ఏడాదిలో పూర్తి చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అటవీ ఏనుగుల వల్ల పంట నష్టం ప్రాణ నష్టం అరికట్టడం కోసం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో కుంకి ఏనుగులు తీసుకొచ్చి వాటి శాశ్వత పరిష్కారానికి ఒక ఏడాదిలోపు మార్గం చూపించిన ఘనత మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ది జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో జనసేన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడు తూ భారతదేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ చెయ్యని విధంగా 9.6 కోట్ల రూపాయల కష్టార్జితాన్ని ప్రజల కోసం ఇచ్చిన గొప్ప వ్యక్తి అని, తాను ఎంచుకున్న పంచాయతీ రాజ్ శాఖకు న్యాయం చేస్తూ కేంద్రం నుండీ వచ్చే నిధులు నేరుగా పంచాయితీలకు అందించి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా గ్రామాల అభివృద్ధికి సహకరిస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు పక్కదారి పట్టించే పరిస్థితి ప్రజలందరూ గమనించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడగానే ఏ పార్టీ సర్పంచ్ లు ఉన్నా ప్రతి పంచాయతీకి సమానంగా నిధులు కేటాయించి గ్రామాభివృద్ధికి దోహదం చేస్తూనే సర్పంచ్, ఎంపీటీసి లను తలెత్తుకునేలా చేసిన ఘనత పవన్ కళ్యాణ్ ది అన్నారు. అటవీశాఖ మంత్రిగా ఎవరూ చూపనంత చొరవ చూపి ఆంధ్ర రాష్ట్రంలో పలుచోట్ల ఏనుగులు ప్రజల ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలుగజేస్తున్న సందర్భంలో కర్ణాటక రాష్ట్రాన్ని ఒప్పించి కుంకి ఏనుగులు మన రాష్ట్రానికి తెచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ దని కొనియాడారు. జనసేన పార్టీ నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి భారత దేశ చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి గా సంభందిత శాఖలకు వన్నె తెచ్చేలా పరిపాలన అందించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అమర నారాయణ, సద్దికూటి హరినాద్, మాలతి రమేష్, సందీప్ రెడ్డి,రమణా రెడ్డి, నరేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగ..

(మొదటి పేజీ తరువాయి)



ఈ యోగా యొక్క ప్రాముఖ్యతని తెలియజేస్తూ ప్రపంచ రికార్డును స్థాపించబోతున్నామన్నారు. ప్రజల నిత్యజీవితంలో యోగ ను భాగస్వామ్యం చేసుకోవాలని దాని ద్వారా శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక పరిణితి సాధించవచ్చున్నారు. ఇందులో భాగంగా మొదట ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై విద్యార్థి కాన్సెప్ట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ బి కొత్తకోట, లావణ్య డాన్స్ అకాడమీ మదనపల్లి, తదితరులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో దాదాపు 45 నిమిషాలు పాల్గొన్న వారందరూ యోగాసనాలు వేయడం జరిగింది. ఈ యోగ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు,యోగా గురువులకు, ఉద్యోగులకు, మండలం మొత్తం నుంచి వచ్చినటువంటి ఆయా గ్రామాల ప్రజలకి, ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘా స్వరూప్, డిఆర్డిఏ పిడి సత్యనారాయణ, ఏడి సర్వేయర్ భరత్ కుమార్,జిల్లా పర్యాటక అధికారి నాగభూషణం, జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, తాసిల్దార్ భావజాన్, ఎంపీడీవో కృష్ణవేణి, ఎం ఈ ఓ రెడ్డి శేఖర్,మండల అధికారులు, డిఆర్డిఏ వెలుగు మహిళా సమాఖ్యలు, సంఘ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### తోతాపురి మామిడి రైతులకు

# తక్కువ ధర చెల్లించే రాంపు దారులపై చర్యలు తీసుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)



పరిశీలించారు. అక్కడే ఉన్న రైతులు రాంపుదారుడు కొంతమంది ట్రేడర్స్ తో కలిసి సిండికేట్ గా మారి టన్నుకు 25 కేజీలచొప్పున సూట్ ను కూడా రైతుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎవరు కూడా రైతుల నుంచి సూట్ ను వసూలు చేయరాదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.రాంపు నుండి నేటి ఉదయంమామిడికాయలను తోలిన రైతు ఎం భాస్కర్ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఫోన్ లో మాట్లాడి ఏ ధరకు మామిడికాయలను అందజేశారు తెలుపమని కోరగా వారు కేజీ మూడు రూపాయలు చొప్పున మామిడికాయలను అమ్మడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు.వెంటనే జి ఎస్ కే సి ఎం ఎన్ రాంపుయజమాని పై కూడా జిల్లా కలెక్టర్ కేసును నమోదు చేయించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చివరి మామిడికాయ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని తెలిపారు. తోతాపూరి మామిడికాయ రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 0877 2236007 నకు ఫోన్ చేసి తెలపాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. అంతకుముందు పాకాల మండలం,రామిరెడ్డి ఇండ్లు గ్రామం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు అక్కడే ఉన్న రైతుల తో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా వచ్చిన వారికి ముందుగా టోకెన్ జారీ చేయాలని అలాగే వారి పేరు వారి ఊరు వారి ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా చూడాలని ఉద్యాన మన సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అక్కడే ఉన్న కంప్యూటర్లో నమోదు చేసిన రైతుల వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి,పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి, హార్టికల్చర్ అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## 21 న యోగాంధ్రను విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అనుమతించడం లేదని తెలిపారు. జరుగుతున్న ఏర్పాట్లకు ఇబ్బంది కలగకుండా వాకర్స్ సహకరించాలని అన్నారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు మహేష్, మధు, శిల్ప, తదితరులు ఉన్నారు.